www.freegurukul.org
(Values, Skill Based Education In Digital)

Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org

**పిల్లల పంతులమ్మ**

'యాప్'రే!




మన మాతృభాష తెలుగుతో పాటు.. కచ్చితంగా నేర్చుకోవాల్సింది ఇంగ్లిష్, హిందీ.. పిల్లలకు ఈ రెండు భాషల్ని నేర్పుతున్నారా? 'ఎక్కడ టైమ్ ఉందండీ?' అనేది మీ సమాధానమా? అయితే, 'దియా' టీచర్‌ని ట్యూటర్‌గా పెట్టుకుంటే సరి! ఏదైనా ట్యూషన్ సెంటర్‌కి వెళ్లాలేమో అనుకోకండి. సింపుల్‌గా స్మార్ట్ ఫోన్ అందుకోండి చాలు!! యాప్ రూపంలో దియా మీ ఇంటికి వచ్చేస్తుంది! వేసవి సెలవుల్లో ఓ గంట పాటు ఇంగ్లిష్, హిందీ భాషల్ని నేర్పుతుంది!

పిల్లలకు ఫోన్ దొరికితే చాలు. గేమ్స్ లేదంటే కార్టూన్ వీడియోలు చూస్తుంటారు. వదిలేస్తే గంటలు.. గంటలు ఇదే పని. ఫోన్‌ని దూరంగా పెడదాం అనుకుంటే? అసాధ్యం. మరైతే, ఏం చేయాలి? ఫోన్‌లోని యాప్‌లను ప్రయోజనకరంగా మార్చేస్తే సరి. అందుకు తగిన యాప్‌లు చాలానే ఉన్నాయి. కావాలంటే గూగుల్ అందుబాటులోకి తెచ్చిన 'బోలో' యాప్‌ని ప్రయత్నించండి. దేశంలోని పిల్లలు ప్రాథమిక భాషలపై పట్టు సాధించేందుకు వీలుగా గూగుల్ ఈ యాప్‌ని రూపొందించింది. ఉచితంగా యాప్‌ని గూగుల్ ప్లే స్టోర్ నుంచి పొందొచ్చు. ఇన్‌స్టాల్ చేయగానే ట్యూటర్ 'దియా' సిద్ధంగా ఉంటుంది.

విని చెబుతుంది..

ఇన్‌స్టాల్ చేయగానే దియా తనని పిల్లలకు పరిచయం చేసుకుని పాఠాలు బోధించడం ప్రారంభిస్తుంది. ఇప్పటికైతే దియా హిందీలోనే బోధిస్తోంది. గూగుల్ అసిస్టెంట్ మాదిరిగా స్పీచ్ టెక్నాలజీతో దియా సంభాషణ సాగుతుంది. మైక్రోఫోన్ ద్వారా పిల్లల ఉచ్ఛారణని గమనిస్తూ అంచనాకి వస్తుంది. దాని ప్రకారం పిల్లల చేత మాట్లాడిస్తూ బోధిస్తుంది. యాప్ హోం పేజీలో రెండింటిలో ఏదో ఒక భాషని సెలెక్ట్ చేసుకుని సాధన ప్రారంభించొచ్చు. ఒక్కొక్క పదం, ఆ తర్వాత వాక్యాల్ని నేర్పిస్తుంది. కేవలం ఉచ్ఛారణ వరకే కాకుండా పదాల అర్థాల్ని వివరిస్తుంది. ఆంగ్ల పదాల అర్థాల్ని హిందీ భాషలో చెబుతుంది.

ఆడుతూ.. పాడుతూ..

బోధనంటే ఇదేదో క్లాస్ రూమ్‌లో పాఠ్యాంశంలా కాకుండా సరదాగా సాగుతుంది. వర్డ్ గేమ్స్ ఆడుతూ స్కోర్ సాధించొచ్చు. తగిన అవార్డులూ వస్తాయి. దీంతో పిల్లలు ఇట్టే యాప్‌కి ఆకర్షితులవుతారు. యాప్ ప్రైవసీ విషయంలో చింతించక్కర్లేదు. ఎలాంటి డేటాని గూగుల్ సేకరించదు. అంతేకాదు.. యాప్‌ని ఇన్‌స్టాల్ చేశాక ఇంటర్నెట్‌తో కూడా పని లేదు. ఆఫ్‌లైన్‌లోనూ పని చేస్తుంది. మొత్తం యాప్‌లో ఇప్పటికి 50 హిందీ పాఠాలుంటే.. ఇంగ్లిష్‌లో 40 ఉన్నాయి. పిల్లల సామర్థ్యాన్ని అంచనా వేస్తూ ఫీడ్‌బ్యాక్ అందిస్తుంది. ఇంట్లో ఇద్దరు, ముగ్గురు పిల్లలుంటే ఒక్కొక్కరికీ ప్రత్యేకంగా యాప్‌ని సెట్ చేయొచ్చు. వారి ప్రతిభ ఆధారంగా దియా ట్యూషన్ చెబుతుంది. డౌన్‌లోడ్ లింక్: http:t.ly/2Wnatrb

www.freegurukul.org